స్పందన అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలి

-కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

విశాలాంధ్ర - కాకినాడ : ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలని కాకినాడ జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా..అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయ స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, డీఆర్వో కె శ్రీధర్ రెడ్డి, జెడ్పీ సీఈవో ఎన్వీవీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎస్ఎస్ సుబ్బలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ డీఎస్ సునీతలతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, పౌర సరఫరా సేవలు, నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు తదితరాలకు సంబంధించి మొత్తం 257 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన అర్జీలకు నాణ్యమైన, సంతృప్తికరమైన పరిష్కారం చూపాలని, సమ స్య పరిష్కారానికి సంబంధించిన ఫొటోలను అప్లోడ్ చేయాలని ఆదేశించారు. వివిధ శాఖలు తమ జిల్లాస్థాయి సమావేశాల్లో స్పందన అర్జీలపై ప్రత్యేకంగా చర్చించాలని సూచించారు. అర్జీల పరిష్కారానికి క్షేత్రస్థాయి అధికారులకు మార్గనిర్దేశం చేయాలన్నారు. కాకినాడ ఎంపీ వంగా గీత కొద్దిసేపు స్పందన కార్యక్రమంలో పాల్గొన్నారు. కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాతో కలిసి అర్జీదారులతో మాట్లాడారు. ఆయా సమస్యలను నిర్దేశ గడువు (ఎస్ఎస్ఏ)లోగా పరిష్కరించేందుకు అధికారులకు సూచనలిచ్చారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సెక్షన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై రాజకీయ పార్టీలతో సమీక్ష

విశాలాంధ్ర - గొల్లప్రోలు : కాకినాడ జిల్లా గొల్లప్రోలు నగర పంచాయతీలో ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కల్పించుటకు గొల్లప్రోలు పట్టణంలోని అందరు పొలిటికల్ పార్టీలతో కమిషనర్ ఎం. సత్యనారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈ నెల 26 నుండి సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉంటుందని తెలియజేసారు. పొలిటికల్ పార్టీల వారు అందరూ స్వచ్ఛందగా తమ ఫ్లెక్సీలు తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ పర్ల రాజా, టిడిపి పార్టీ టౌన్ ప్రెసిడెంట్ గుండ్ర సుబ్బన్న, సీపీఎం తరఫున కేశవరపు అప్పలరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ ఇన్‌చార్జి కె. రఘు ప్రసాద్ పాల్గొన్నారు.

రోడ్డు భద్రతా వారోత్సవాలు

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పనిసరిగా ప్రతీ వాహనచోదకుడు పాటించాలని వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ విజ్ఞప్తి చేశారు. 34 వ జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా సోమవారం అన్ని రకాల మోటారు వాహనాలతో భారీ ర్యాలీని స్థానిక హై టెక్ బస్సు స్టాండ్ నుండి ఎంపీ భరత్ ప్రారం భించారు. రవాణా అధికారి కేఎస్ఎంవీ కృష్ణారావు మాట్లాడుతూ వాహనదారులు అందరూ రహదారి భద్రతకు సంబంధించిన నియమాలు ఖచ్చితంగా పాటించినట్లయితే జరుగబోయే ప్రమాదాలను అరికట్టవచ్చు నని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు, ఇంధన శకట తనిఖీ అధికారులు సీహెచ్ సంపత్ కుమార్, ఎస్ఎస్ రంగనాయకులు, జీ రామనారాయణ, సహాయ ఇంధన శకట తనిఖీ అధికారులు ఎన్. సబిత, కేసీహెచ్ సుమ, కార్యాలయ సిబ్బంది, ట్రాఫిక్ సీఐ, ఎస్ఐ, సిబ్బంది, స్థానిక మోటారు వాహన డీలర్ల సిబ్బంది, స్థానిక డ్రైవింగ్ స్కూల్ ల విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీలకు కొవ్వూరు విద్యార్థిని

విశాలాంధ్ర - కొవ్వూరు : జాతీయస్థాయి అండర్ 14 ఫుట్ బాల్ పోటీలకు కొవ్వూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని జె. సుస్మిత ఎంపికైనట్లు రాజ మండ్రి డివిజన్ డివై.ఇ.ఓ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. తిరుమల దాస్ తెలిపారు. ఈనెల 20 నుంచి 22 వరకు జిల్లాలోని భారతీయ విద్యా భవన్లో నిర్వహించిన 66వ రాష్ట్ర స్థాయి పోటీలలో సుస్మిత ఉత్తమ ప్రతిభ కనపరిచింది.

మెమో రద్దు చేయాలి

విశాలాంధ్ర - కొవ్వూరు: 1998 మెమోను రద్దు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా సోమవారం కలెక్టర్ కార్యాలయాల్లో దళిత సెక్యులరిస్ట్‌ల ఆధ్వర్యంలో కలెక్టర్‌లకు మెమో రాండంలు అందజేసినట్టు మాలమహాసభ జాతీయ కన్వీనర్ బొంత శ్యామ్ రవి ప్రకాష్ తెలిపారు. తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ డాక్టర్ కె. మాధవీలతకు బొంతా శ్యామ్ రవిప్రకాష్ నాయకత్వంలో మెమోరాండం సమర్పిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి పంపించవలసినదిగా కోరామన్నారు. 1998 మెమో జీవించే హక్కుకు భంగం కలుగుతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లే పేరయ్య, వి. నవీన్ కుమార్, వై. భాస్కర్ రావు. మెరిపో శ్రీను తదితరులు పాల్గొన్నారు.

రాక్షస పాలన అంతమొందించేందుకు లోకేష్ పాదయాత్ర

విశాలాంధ్ర - అనపర్తి : చీకటి రాజ్యం నుండి ఏపీని వెలుగులోకి తీసుకురావడానికి, ప్రజల్లో చైతన్యం కలిగించడానికి, రాక్షస పాలన అంతమొం దించడానికే లోకేశ్ పాదయాత్రకు మూల కారణమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. సోమవారం నారా లోకేశ్ జన్మదినోత్సవం పురస్క రించుకుని స్థానిక విష్ణాలయం నుండి దేవి చౌక్ వరకు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),సిరసపల్లి నాగేశ్వరరావు, తమలంపూడి సుధాకర్ రెడ్డి, కర్రి వెంకట రామారెడ్డి, సత్తి దేవదాన రెడ్డి, నల్లమిల్లి సుబ్బారెడ్డి,మల్లిడి శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ మార్నింగ్ రాజమండ్రిలో ఎంపీ భరత్

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి' కార్యక్రమాన్ని నగరంలోని 23వ వార్డులో గోదావరి గట్టు వాటర్ వర్క్స్ ఎదురుగా సాయిబాబా గుడి వద్ద నుండి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ భరత్ ను పలువురు మహిళలు కలిసి వెలుగుబందలో ఇళ్ళు కట్టిస్తానంటూ డబ్బు తీసుకుని ఇప్పటి వరకూ నిర్మాణం చేపట్టని కాంట్రాక్టర్ క్రాంతి కుమార్ ను గూర్చి ఎంపీని కలిసి గుర్తుచేశారు. వెంటనే సీఐకు ఫోన్ చేసి 'ఆ కాంట్రాక్టర్ విషయం ఏమైందని' ఎంపీ ప్రశ్నించారు. కాంట్రాక్టర్ తల్లి ప్రభుత్వ ఉద్యోగి అని, ఆమె డబ్బులివ్వడానికి అంగీకరించారని, ఆ మేరకు లిఖితపూర్వకంగా రాసిచ్చారని సీఐ చెప్పారు. మహిళలు ఇళ్లపట్టాల సమస్య ఎంపీ దృష్టికి తీసుకురాగా 'నేను స్వయంగా లబ్ధిదారులకు అందజేస్తాను..నాది బాధ్యత' అంటూ ఎంపీ భరత్ హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి, వకచర్ల కృష్ణ, ఇన్నమూరి ప్రదీప్ కుమార్, పాలిక శ్రీను, సంకిస భవానీ ప్రియ, పోలు విజయలక్ష్మి, మార్తి లక్ష్మి, దుంగా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విశాఖ ఉక్కు పరిరక్షణకు మోదీ గద్దె దిగే వరకు పోరాటం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వంలోనే కొనసాగించాలని లేకుంటే మోదీ గద్దె దిగే వరకు పోరాటం నిర్వహిస్తామని సీపీఐ, సీపీఎం, టిడిపి ,జనసేన , కాంగ్రెస్ సీపీఎంఎల్ న్యూ డెమోక్రసీ, బిఎస్పి వివిధ ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద విశాఖ ఉక్కు పరిశ్రమ ను ప్రభుత్వంలోని కొనసాగించాలని కోరుతూ సిపిఐ, ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరాహార దీక్ష జరిగింది. ఈ నిరాహార దీక్షను రాష్ట్ర టిడిపి పొలిట్ బోరో సభ్యుడు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ళ సుబ్బారావు, నగర ప్రముఖులు గన్నికృష్ణ, టికే విశ్వేశ్వర్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ఎస్ మూర్తి , ఆమ్ ఆద్మీ అత్తిలిరాజు, కాంగ్రెస్ పార్టీ బాలెపల్లి మురళి న్యూ డెమోక్రసీ నగర కార్యదర్శి కిరణ్ సంఘీభావం తెలిపారు. ముందుగా గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ లో నే విశాఖ స్టీల్ ప్లాంట్ అతిపెద్ద పరిశ్రమ అన్నారు. రాష్ట్ర హక్కులకోసము పోరాటం చేయడంలో జగన్ పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. జనసేన నాయకులు అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదం రాష్ట్రంలో మారుమోగిందని గుర్తు చేసారు. సీపీఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు మాట్లాడుతూ విశాఖ ఉక్కు కోసం సిపిఐ, ఏఐటీయూసీ మూడు రోజులు దశలు వారి పోరాటం నిర్వహిస్తోందని అన్నారు. 25 న జిల్లా కలెక్టర్ వద్ద ధర్నా చేస్తామని అన్నారు. 30 న వేలాదిమందితో చలో విశాఖ నిర్వహిస్తున్నామని అన్నారు సిపిఎం, న్యూడెమోక్రసీ నాయకులు మాట్లాడుతూ మోడీ బడా కార్పేరేట్ వ్యక్తులకు ప్రభుత్వం రంగాలను అమ్మివేస్తున్నారని, మోదీకి బుద్ధి చెప్పాలంటే అన్ని రాజకీయ పార్టీలు జెండాలు పక్కన పెట్టి పెద్ద ఎత్తున ఉద్యమం చేయాలని అన్నారు. ఈ దీక్షకు పేపర్ మిల్ యూనియన్ , బ్యాంకు యూనియన్, జట్ల లేబర్ యూని యాన్ , అల్యుమియం, భవన నిర్మాణ యూనియన్, ఆర్టీసీ నాయకులు విచ్చేసి సంఘీభావం ప్రకటించారు. ఈ దీక్షలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కుండ్రపు రాంబాబు, నగర కార్యదర్శి వి .కొండలరావు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కె జ్యోతి రాజు, ఆచంట సత్యనారాయణ, లక్ష్మణ్, పార్టీ నగర సహాయ కార్యదర్శి సప్ప రమణ, సునీల్, పార్టీ సీనియర్ నాయకులూ యడ్ల లక్ష్మి, సేపేని రమణమ్మ, నల్ల రామారావు, కోవడయ్య తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ, పెద్దాపురంలో : భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ), ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటియుసి) రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లా పెద్దాపురంలో సోమవారం రెవిన్యూ డివిజనల్ అధికారి, సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ వారి కార్యాలయం ఎదుట సిపిఐ-ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష జరిగింది. ఈ దీక్షను ఏఐటీయూసీ సీనియర్ నాయకులు పెద్దిరెడ్డి సత్యనారాయణ (పిఎస్), సిపిఐ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి బోడకొండ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, సిపిఐ, ఏఐటీయూసీ నాయకులకు దండలు వేసి దీక్షను ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ బీజేపీ ప్రైవేటీకరణ విధానాలను అడ్డుకోవాలన్నారు. ప్రభుత్వ రంగాలను కాపాడుకోవాలని, ఇప్పటికే ప్రభుత్వ రంగ సంస్థలన్నీ నిర్వీర్యం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని, అందులో భాగంగా అసంఘటితరంగ కార్మికులైన భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిర్వీర్యం చేసి కోట్లాది రూపాయల నిధులు ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో వాడుకుంటుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కామిరెడ్డి బోడకొండ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ఏకైక పరిశ్రమ తెలుగు ప్రజల భావోద్వేగాలతో, బలిదానాలతో, నిర్మితమైన ఉక్కు ఉత్పత్తిలో దేశంలోనే మన్నికైన, నాణ్యమైన ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలోనే నిలబెట్టుకోవడానికి రెండు సంవత్సరాలుగా విశాఖ స్టీల్ కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్రంలో అన్ని తరగతుల విభాగాల ప్రజలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఉద్యమాలు పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ మాట్లాడుతూ ఏకపక్ష నియంతృత్వ పోకడకు, కార్పొరేట్ కంపెనీలైన పోస్కో, అదానీ, అంబానీలకు లాభాలు చేకూర్చడానికి ప్రజల ఆస్తులను తెగనమ్మే చర్యలకు చరమగీతం పాడటానికి జనవరి 30వ తేదీన విశాఖలో లక్షల మందితో "కార్మిక మహా గర్జన" జరగనున్నదన్నారు. ఈ ఉద్యమానికి బాసటగా నిలిచి బిజెపి ప్రభుత్వం పేరు రణభేరి మోగించడానికి ఈనెల 23, 24 తేదీల్లో దీక్షలు జరిపి, 25వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన తెలియజేస్తామని, జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఎదుట జరిగే పెద్ద ఎత్తున నిరసన ధర్నాలకు ఏఐటీయూసీ, సిపిఐ, కార్మికులు, ఇతర ప్రజా సంఘాలు, రాజకీయ పక్షాలు, పాల్గొని మద్దతు తెలియజేయాలని ప్రసాద్ అన్నారు. ఈ దీక్షలో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఎన్ భాస్కరరావు, పార్టీ సీనియర్ నాయకులు వెలిశెట్టి రామదాసు, వి సత్యనారాయణ, జట్లు లేబర్ యూనియన్ అధ్యక్షులు గోకాడ బాబురావు, అర్జున్‌రావు, సిరపరి నూకరాజు, సత్యవరపు సత్తిబాబు, బత్తుల మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన సుంకర శివప్రసన్న సాగర్

విశాలాంధ్ర - కాకినాడ : వైఎస్సార్‌సీపీ కాకినాడ నగరాధ్యక్షురాలిగా మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా నిర్ణయించిన ముహూర్తం ప్రకారం ఉదయం 9.50 నిమిషాలకు పూజా కార్యక్రమం నిర్వహించి అనంతరం ఆమె బాధ్యతలు చేపట్టారు. పార్టీ కార్యాలయంలోని వైఎస్సార్‌సీపీ నగర కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆమెను కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ కార్పొరేటర్లు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చంద్రశేఖరరెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రం కాకినాడలో పార్టీ అధ్యక్షుని పాత్ర ఎంతో కీలకమన్నారు. పార్టీ అధిష్టానం పిలుపు మేరకు చేపట్టే వివిధ కార్యక్రమాలతో పాటు నగరంలో వైఎస్సార్‌సీపీ పటిష్టత కోసం నూతన అధ్యక్షురాలు సుంకర శివప్రసన్నసాగర్ పటిష్టవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్ళాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌడ చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి కుమార్, మార్కెట్‌కమిటీ చైర్మన్ బెండా విష్ణుమూర్తి తదితరులుపాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆధ్వర్యంలో వారి నివాసం వద్ద తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా గోరంట్ల మాట్లాడుతూ లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ త్వరలో మొదలుపెట్టే యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని గోరంట్ల ఆకాంక్షించారు.

సత్తిబాబుకు అవార్డు

విశాలాంధ్ర - దేవరపల్లి : మండలంలోని సంగాయగూడెం గ్రామానికి చెందిన సామాజిక విశ్లేషకులు,కాలమిస్ట్ సుంకవల్లి సత్తిరాజు కు 2022-23 సంవత్సరానికి గాను టాలెంట్ అవార్డు లభించింది. సమాజంలోని వివిధ రంగాలకు సంబంధించిన వ్యక్తుల సేవలకు గుర్తింపుగా ఇచ్చే అవార్డుల ప్రదానోత్సవానికి హైదరాబాద్ లోని సత్యసాయి నిగమాగమంలో ఘనంగా జరిగాయి. రుద్ర స్టూడియో ఆధ్వర్యంలో కన్నుల పండుగగా జరిగిన వేడుకల్లో సుంకవల్లి సత్తిరాజును ఘనంగా సత్కరించారు.

త్వరలో మూడు గ్రామాలకు సత్య సాయి త్రాగునీరు

విశాలాంధ్ర - సీతానగరం: త్వరలో మూడు గ్రామాలకు సత్య సాయి త్రాగు నీరుకి ప్రతిపాదనలు సిద్ధం అయాయ్యని ఆర్‌డబ్ల్యుఎస్ అసిస్టెంట్ ఇంజనీర్ అవినాష్ తెలిపారు. ఈ సందర్భంగా అవినాష్ మాట్లాడుతూ డిస్ట్రిక్ట్ మినరల్ ఫండ్ నుంచి చీపురుపల్లి అచ్చియపలెం, పెద్దకొండేపూడి, నూతనంగా ఏర్పడిన జగనన్న హౌసింగ్ కాలనీలకు గోదావరి నీరు అయిన సత్యసాయి పథకం నుండి త్రాగు నీరు అందించడానికి అచ్చయ్యపాలెం పైన గల ప్రధాన పైప్ లైన్ నుండి కొత్త లైన్ ఏర్పాటుకు 45 లక్షలు నిధులు మంజూరు అయ్యాయని తెలిపారు. ఈ పనులను త్వరలోనే ప్రారంభిస్తామని దీనివలన ఈ గ్రామాలకు త్రాగునీరుకు ఇకపై ఇబ్బందులు ఉండవని అన్నారు. ఈ నిధులు మంజూరు కి ఎమ్మెల్యే చెక్కపోటు రాజా గారు చాలా కృషి చేశారని అన్నారు.

ప్రతి ఒక్కరూ రహదారి భద్రతా నియమాలను పాటించాలి

విశాలాంధ్ర - రావులపాలెం : తరగతి గదుల నుంచే భావి భారత పౌరులు తయారవుతారని, రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకుని రోడ్డు భద్రతా నియమాలు, రోడ్డు ప్రమాదాల నివారణా చర్యలను విద్యార్థులు అలవరచుకోవాలని ప్రభుత్వ విప్, కొత్తపేట ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి సూచించారు. రావులపాలెం సెయింట్ పాట్రిక్స్ పాఠశాలలో సోమవారం రహదారి భద్రతా వారోత్సవాల్లో భాగంగా జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మారుతున్న ఆధునిక ప్రపంచంలో రహదారి భద్రతా నియమాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని, విద్యార్థి దశ నుండే రహదారి భద్రతా నియమాలను అందరూ అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, రావుల పాలెం సర్పంచ్ తాడేపల్లి నాగమణి, ఉపసర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, వైస్ ఎంపిపి బొక్కా ప్రసాద్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కర్రి నాగిరెడ్డి, ఎంపీటీసీ కోట విజయకుమారి, ఎస్సై ఎం.వెంకటరమణ, రవాణా శాఖా అధికారులు, వైసీపీ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

స్పందన ఫిర్యాదులు సత్వరమే పరిష్కరించండి

విశాలాంధ్ర - అమలాపురం : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక కార్యక్రమంగా ప్రవేశపెట్టిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందనకు వచ్చే ప్రతి అర్జీని నిర్దేశిత వ్యవధిలో నాణ్యతతో పరిష్కరించాలని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లాస్థాయి అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లాస్థాయి స్పందన ప్రజా విజ్ఞాపనల స్వీకరణ, పరిష్కార వేదిక స్పందన కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ స్పందన హాలులో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యాన్ చంద్ర, జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తి బాబులు కలెక్టరు అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించి ఆయా శాఖల ద్వారా నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో 197 అర్జీలు స్వీకరించారు. వివిధ సంక్షేమపథకాలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పన, పేదలందరికీ ఇళ్లు కింద ఇళ్ల మంజూరు, రెవెన్యూ సేవలు, సర్వే, సామాజిక భద్రత పింఛన్లు, భూ సమస్యలు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లా స్థాయి అధికారులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్ళిన సందర్భంలో గ్రామ సచివాలయంలో మీ మీ శాఖలకు సంబంధించిన సమస్యలు పరిష్కారంపై ప్రత్యే కమైన దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి టి. వెంకటేశ్వర్లు, జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎ. జైపాల్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి కాకి నాగేశ్వరరావు, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

రాజేష్ కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటాం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : ఇటీవల ధవళేశ్వరంలో హత్యకు గురైన ఆంధ్ర రాజేష్ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకుంటా మని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా హామీయిచ్చారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజమండ్రి రూరల్ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సోమవారం పరామర్శించారు. రాజేష్ తల్లిని వారు ఓదార్చారు. రాజేష్ కుటుంబానికి ప్రభుత్వ పరంగా రూ.10 లక్షలు ఆర్థిక సాయం అందించడానికి చందన నాగేశ్వర్ ద్వారా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళతామని రాజా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోడె ప్రవీణ్, వాసంశెట్టి గంగాధర్, మాజీ ప్రెసిడెంట్ పిన్నిటి ఏకబాబు,మాజీ వార్డ్ మెంబెర్ చంటి, తలారి ప్రసాద్, బాషా,పలువురు వైసీపీ నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎన్ని అడ్డంకులు సృష్టించినా యువగళం విజయవంతం చేస్తాం

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : తమ భవిష్యత్తు నేత తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ అని ఆ పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా స్థానిక క్వారీ సెంటర్‌లో నిత్యం నిర్వహిస్తున్న అన్న క్యాంటిన్ వద్ద తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి శెట్టిబలిజ విభాగం రాష్ట్ర కన్వీనర్ కుడుపూడి సత్తిబాబు ఆధ్వర్యంలో పేదలకు జరిగిన దుప్పట్లు, దుస్తులు, పండ్లు పంపిణీ కార్యక్రమానికి ఆదిరెడ్డి వాసు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆదిరెడ్డి వాసు, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్ కుమార్, కుడుపూడి సత్తిబాబు, నగర టీడీపీ అధ్యక్షులు రెడ్డి మణేశ్వరరావు తదితర పార్టీ నాయకులు కేక్ కట్ చేసి లోకేష్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు తవ్వా రాజా, టిఎన్‌టియూసీ రాష్ట్ర కార్యదర్శి తీడా నరసింహారావు, లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర గోదావరి జిల్లా

కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

కలెక్టరేట్‌కు 220 దరఖాస్తులు

విశాలాంధ్ర బ్యూరో - రాజమహేంద్రవరం : జగనన్నకు చెబుదాం (జెకెసి) వెబ్ పోర్టల్ లో స్పందన దరఖాస్తులు చేసుకోవచ్చని జిల్లా కలెక్టర్ డాక్టర్ కే.మాధవీలత తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కె. మాధవి లత, జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ లు ప్రజలు నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన ప్రతి అర్జీని నిర్ణీత సమయంలో నాణ్యతతో కూడిన విధంగా క్షేత్రస్థాయిలో పరిష్కరించి అర్హత కలిగిన అర్జీ దారులకు సకాలంలో న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుండి స్పందనలో వివిధ సమస్యల పరిష్కార నిమిత్తం 220 అర్జీలు స్వీకరించామన్నారు. రాష్ట్ర స్థాయిలో అర్జీల పరిష్కారాన్ని ఆన్ లైన్ ద్వారా పర్యవేక్షణ చేస్తుంటారన్నారు. జెకెసిలో వచ్చిన అర్జీలు 1902 కాల్ సెంటర్‌కు పంపనున్నట్టు తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యతతో కూడిన పరిష్కారాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, డీఆర్వో జి. నరశింహులు, డి ఎం హెచ్ ఓ డా. కే వెంక టేశ్వరరావు, డిసిహెచ్ఒ డాక్టర్ సనత్ కుమారి, సీపీఓ కె.ప్రకాష్ రావు, డీ పి వో పి. జగదాంబ, పశుసం వర్ధక శాఖ అధికారి ఎస్ జీ టి సత్యగోవింద్, డ్వామా పీ డి జిఎస్ రామగోపాల్, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కే. జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి అవార్డు అందుకున్న డాక్టర్ భాను ప్రసాద్

విశాలాంధ్ర - ఆలమూరు : అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలంలో పాడి రైతులకు ఎన్నో సేవలందిస్తూ గుర్తింపును పొందిన పెనికేరు గ్రామ పశు వైద్యులు డాక్టర్ డి భాను ప్రసాద్‌ను ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాలలోనే ప్రత్యేక పశు వైద్యుడిగా గుర్తించి ఆదివారం తెలంగాణ రాష్ట్రమైన హైదరాబాదులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా నేషనల్ హెల్త్ కేర్ వారి సహకారంతో జాతీయ సమైక్యత అవార్డును మాజీ ఎంపీ, నీటిపారుదల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ సముద్రాల వేణుగోపాలచారి, తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వి. కృష్ణ మోహన్‌రావు, తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ యు. శ్రీనివాస్ గుప్త, ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్పర్సన్ ఎర్రబెల్లి ఉష దయాకర్ రావు చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న డాక్టర్ భాను ప్రసాద్ ను మండలంలోని పలువురు అధికారులు, నాయకులు ఫోన్(చరవాణి) సంభాషణ ద్వారా అభినందనలు తెలియజేశారు.

కార్పొరేషన్‌లో స్పందన

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏడిసి మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలను నిర్ణీత వ్యవధిలో, నాణ్యమైన పరిష్కారాన్ని అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రజలు తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో డిఈ వెంకట్రావు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

చిరు ఉద్యోగులపై రాజకీయం తగదు

విశాలాంధ్ర - ఏలేశ్వరం : చిరు ఉద్యోగులపై రాజకీయ కక్ష సాధింపు చర్యలు తగవని ఏలేశ్వరం మండల అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహామూర్తి (బుజ్జి) అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో గొల్లపల్లి మాట్లా డుతూ మండలంలోని పెద్దనపల్లి గ్రామంలో నలుగురు వాలంటీర్లను రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగా గత సంవత్సరం నవంబర్ నెలలో తొలగించడం జరిగిందన్నారు. దీంతో వారు హైకోర్టును ఆశ్రయించగా తిరిగి వారిని వీధుల్లోనికి తీసుకోవాలని కోర్టు ఉత్తర్వులు ఇచ్చిన వాటిని కూడా పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందని ఎద్దేవా చేశారు. మండల అధికారి ఉత్తర్వులను సైతం గ్రామ కార్యదర్శి పట్టించుకోలేదని ఆరోపించారు. చిరు ఉద్యోగులకు న్యాయం జరిగే వరకూ తాను ఎంత దూరమైనా వెళ్తానన్నారు. ఇందులో భాగంగా ఆయన జీతం నుండి వాలంటీర్లకు నాలుగు నెలల జీతాన్ని అందించారు.

రైఫిల్ షూటింగ్‌లో బంగారు పతకాలు

విశాలాంధ్ర - కరప : సన్సద్ ఖేల్ స్పర్థ క్రీడా పోటీలు ఆగ్రా ఏకలవ్య స్టేడియంలో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల జనవరి 19 నుండి 22 వరకు నిర్వహించారు. క్రాస్ బౌ రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొనగనాడినికి ఏడు రాష్ట్రాల నుండి సుమారుగా 200 మంది క్రీడా కారులు పోటీపడ్డారు. నేషనల్ లెవెల్ బాలురు అండర్ 14, అండర్ 20, క్రాస్ బౌ షూటింగ్ పోటీలలో ఆంధ్రప్రదేశ్ కాకినాడ జిల్లా, కరప మండలం గొర్రిపూడి గ్రామనికి చెందిన గండి సత్యనారాయణ యు-20 (585/600), గండి కార్తికేయ యు-14 (592/600) రికార్డ్ స్థాయిలో స్థానం సాధించారు. కేంద్ర న్యాయశాఖమంత్రి ఎస్‌పి సింగ్ బఘెల్ చేతుల మీదుగా బంగారు పతకాలు అందుకున్నారు.

ప్రజలకు నిస్వార్థంగా పనిచేశాం

విశాలాంధ్ర - పిఠాపురం : మండలంలోని జమునపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ ఆధ్వర్యంలో మన రాష్ట్రానికి ఇదేమి ఖర్మ-రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్మ మాట్లాడుతూ పిఠాపురం నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు సిసి రోడ్లు వేసి అభివృద్ధి చేశామన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను త్వరితగతిన పూర్తిచేశామని తెలిపారు. అధికా రంలో ఉన్నా లేకున్నా నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసి వారి సమస్యలను పరిష్కరిస్తున్నామన్నారు. రైతుల కష్టం తెలిసిన వాడిని కాబట్టి వారి కోసం నియోజకవర్గ రైతుల కోసం ఏలేరు ఆధునికరణ తెచ్చామన్నారు. ఎమ్మెల్యే, ఎంపి ఏలేరు ఫేజ్ -2 పనులు ఆపేసి రైతులకు తీవ్ర నష్టం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

అంబేడ్కర్ కోనసీమలో సీపీఐ రౌండ్ టేబుల్ సమావేశాలు

విశాలాంధ్ర - అమలాపురం : ఈ నెల 30 వ తేదీన కోనసీమ జిల్లాల్లో 7 నియోజక వర్గలో రౌండ్ టేబుల్ సమావేశాలు పూర్తి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి కామిశెట్టి నాగబాబు తెలిపారు. దానికి ముందు జగనన్న కోలనీల లబ్ధిదారులు ఇల్లు నిర్మాణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షలకు పెంచి అందించాలనే సీపీఐ డిమాండ్‌ను ప్రజల్లోకి తీసుకొని వెళ్ళుటపై అమలాపురం నియోజకవర్గం 3 మండలాలు సంబందిత లబ్ధిదారుల చేత రాష్ట్ర ప్రభుత్వానికి అర్జీలను పెట్టడం కోసం పార్టీ కార్యకర్తలు చొరవ చూపి వారికి సహకరించి అర్జీలు అధికారులకు అందేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చప్పిడి లక్ష్మణ గోపాలకృష్ణ, మోకా శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు ఉగ్గిరాల శ్రీ నాగరాజు, వాసర్ల చంద్ర మోహన్ పాల్గొన్నారు.

ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆగిరిపల్లి : ఆంగ్లేయుల చెర నుండి భారతదేశాన్ని సైనికరీతిని పోరాడి స్వతంత్రం సంపాదించాలని ఉద్దేశంతో భారతీయులను సైనికులుగా తీర్చిదిద్దిన స్వతంత్ర సమరయోధుడు సుభాష్ చంద్ర బోస్ అని బిజెపి మండల అధ్యక్షులు కొవ్వలి బాబురావు, ఉపాధ్యక్షులు రెడ్డి రామారావు అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రసంగాలు ఉత్తేజాన్ని కలిగించాయన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మండల మోర్చా అధ్యక్షులు జలసూత్రం శేషగిరి రావు, కలపాల రాంబాబు, మూడి భాగ్యరాజు, అప్పికట్ల కాంతారావు, దేవా, షేక్ వలి, పఠాన్ సలీం భాష తదితరులు పాల్గొన్నారు.

యువగళం జయప్రదం చేయాలి

విశాలాంధ్ర -ఏలూరు : ఈ నెల 27 నుండి కుప్పంలో ప్రారంభం కానున్న యువగళం విజయవంతం చేయాలని టిడిపి నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక ఫైర్ స్టేషన్ సెంటర్ నందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద యువగళం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టిడిపి ఏలూరు పార్లమెంటు అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు నియోజకవర్గ ఇన్చార్జి బడేటి చంటి, దెందులూరు మాజీ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్తు ఆశాకిరణం, ప్రభుత్వ అక్రమాలపై అలుపెరుగని పోరాటం చేస్తూ యువగళమై వస్తున్న లోకేష్ పాదయాత్రను జిల్లాలో విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి, పోలవరం నియోజకవర్గ ఇన్చార్జ్ బొరగం శ్రీనివాసరావు, అశోక్ గౌడ్,40 కేజీల కేక్ కట్ చేసి నాయకులకు కార్యకర్తలకు పంపారు. అనంతరం టి ఎన్ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం పేదలకు వడ్డిస్తూ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేగి సిద్దు, చావల సన్నీ, దుసరి మహేష్, అజ్జా వెంకటరత్నం, నాయుడు పవన్ టిడిపి నాయకులు పెద్దిబోయిన శివప్రసాద్, పూజారి నిరంజన్, తాత సత్యనారాయణ, ఎస్కే జహీర్,బోడేటి మోహన్ బాబు, పంది వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

యువతకు భరోసాగా యువగళం పాదయాత్ర

విశాలాంధ్ర - ఏలూరు : రాష్ట్ర అభివృద్ధి, యువతకు భరోసా కల్పించ దానికి లోకేష్ యువ గళం పేరుతో పాదయాత్ర చేస్తున్నారని టిడిపి ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ అన్నారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన సందర్భంగా స్థానిక టిడిపి జిల్లా కార్యాలయంలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ వైసిపి అరాచక పాలనపై ప్రజల తరఫున పోరాడేందుకు పాదయాత్రగా లోకేష్ వస్తున్నారని తెలిపారు. ఎస్సి, ఎస్టి లు సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి కేటాయించిన సబ్ ప్లాన్ నిధులను ఇతర పథకాలకు ఇష్టారాజ్యంగా మళ్ళిస్తున్నారని విమర్శించారు. నిబంధనలకు లోబడి, చట్టాలను గౌరవించి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కొక్కిరిగడ్డ జయరాజు, టిడిపి ఏలూరు రూరల్ మండలం అధ్యక్షులు నేతల రవి, మాజీ ఎంపీపీ లంకపల్లి మాణిక్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాల పనులు ప్రారంభం

విశాలాంధ్ర -కైకలూరు : పెద్దింటి అమ్మవారి రాబోయే జాతర మహోత్సవాల పనులకు తన చేతులమీదుగా అంకురార్పణ జరగడం సంతోషంగా ఉందని అమ్మవారి దయ అందరిపై ఉండాలని కైకలూరు శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. సోమవారం కొల్లేటికోట శ్రీ పెద్దింటి అమ్మవారి ఆలయం వద్ద జాతర మహోత్సవాల నిర్వహణ పనులకు ప్రారంభసూచకంగా ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు పందిరిరాటను పాతారు.తొలుత ఆలయ ఈఓ కందుల వేణుగోపాల్ రావు ఆధ్వర్యంలో ఆలయ అర్చకస్వాములు ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం దైవజ్ఞులు నిర్ణయించిన ముహూర్తానికి పందిరి రాట ను పాతారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వడ్డీలు కార్పొరేషన్ చైర్ పర్సన్ సైదు గాయత్రీ సంతోషి, ఎంపిపి అడివి వెంకట కృష్ణ మోహన్, జడ్పీటీసీ సభ్యురాలు కురేళ్ల బేబీ తదితరులు పాల్గొన్నారు.

వెలగలమ్మ జాతర మహోత్సవంలో జెడ్పీ చైర్మన్

విశాలాంధ్ర - పాలకొల్లు : పాలకొల్లు మండలం వెలివెల గ్రామంలో వెలగలమ్మ అమ్మవారి నూతన విగ్రహ ప్రతిష్ట, జాతర మహోత్సవంలో సోమవారం జెడ్పీ చైర్మన్ పాలకొల్లు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జి కవురు శ్రీనివాస్ పాల్గొన్నారు. భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్టూరి కనకలక్ష్మీ, ఏడుకొండలు, గ్రామ సర్పంచ్ కెల్ల సింహాచలం, గ్రామ పార్టీ అధ్యక్షులు గూడూరి నరసింహారావు, మన్నే కోటేశ్వరరావు, మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సొంతింటి కల నెరవేర్చడం ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-కాళ్ళ : ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ఈ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని డి.సి.సి.బి.చైర్మన్, ఉండి వైఎస్సార్సీపీ కన్వీనర్ పీవీ ఎల్.నర సింహరాజు అన్నారు. పెదామిరం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశారు.ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో 32 లక్షల మందికి ఇళ్ల స్థలాలిచ్చిన ఘనత వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. ఇక్కడ ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో ఒక్క పథకం ద్వారా లబ్ది పొందుతూనే ఉన్నారని గుర్తు చేశారు.పెదామిరం గ్రామానికి చెందిన216 మంది లబ్ది దారులకు కొలనపల్లి గ్రామంలో సెంటున్నర చొప్పున కేటాయించారని, వీరికి స్థలమివ్వడమే కాకుండా ఇల్లు కట్టుకునేందుకు లోన్లు ఇచ్చి సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్. డి.సోమేశ్వరరావు, జెడ్పీటీసీ పి.సోమేశ్వరరావు, పి.విశ్వనాథరాజు, వి.జయరామ కృష్ణంరాజు ఎస్.ముఖేష్, ఉప సర్పంచ్. కిషోర్, బి.జాషువా తదితరులు పాల్గొన్నారు.

సుభాష్ చంద్రబోస్ గొప్ప నాయకుడు

విశాలాంధ్ర - గణపవరం : ఆనాడు భారత దేశ స్వాతంత్రం కోసం సుభాష్ చంద్రబోస్ అవిరళ కృషిచేసి నేతాజీగా ప్రసిద్ధి చెందిన గొప్ప నాయకుడని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పాకలపాటి నిర్మల్ కుమారి అన్నారు. గణపవరం శ్రీ చింతలపాటి వరప్రసాద్ మూర్తి రాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ పి. మధురాజు, చరిత్ర శాఖ ఆచార్యులు డివివి చిన సత్యనారాయణ, డాక్టర్ కె. స్వరూప రాణి, డాక్టర్ జి. వెంకట్రావు, అధ్యాపక, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

స్పందనలో 214 అర్జీల స్వీకరణ

- జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రభుత్వ పరంగా ప్రజలకు అందిస్తున్న పథకాలకు సంబంధించి సమస్యలపై స్పందనలో అందజేస్తున్న అర్జీలపై అధికారులు స్పష్టమైన, నాణ్యతమైన సమాచారాన్ని అందజేసి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎన్ఎస్ మూర్తి, , డిఆర్ డిఏ పిడి ఆర్.విజయరాజు, జెడ్పి సిఇఓ ఆర్. రవికుమార్, ఆర్డీవో కె. పెంచల కిషోర్ లతో కలిసి స్పందన అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ అధికారులనుద్దేశించి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో ప్రజలు అందజేస్తున్న అర్జీలకు సంబంధిత అధికారులు సమాచారం ఇవ్వడంలో నాణ్యత పాటించాలని అధికారులను అదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్ర జరిగి తీరుతుంది

విశాలాంధ్ర - పాలకొల్లు : జీవో నం.1 లాంటి చీకటి జీవోలు ఆరోజు బ్రిటిష్ వారు తీసుకొచ్చి ఉంటే ఈ దేశానికి స్వాతంత్రం వచ్చేదా అని సాక్షాత్తు న్యాయస్థానాలు ప్రభుత్వాన్ని ప్రశ్నించాయంటే రాష్ట్రంలో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని పాలకొల్లు ఎమ్మెల్యే రామానాయుడు అన్నారు. సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారంలో ఉండగా జగన్ పాదయాత్ర చేసిన సమయంలో పాదయాత్రకి అవసరమైన అనుమతులన్నీ అడగగానే ఇచ్చామని కుట్ర పూరితంగా వ్యవహరించలేదన్న విషయాన్ని ఎమ్మెల్యే నిమ్మల గుర్తు చేశారు.

తెలుగుదేశం క్లస్టర్ ఇన్చార్జిల సమావేశం

విశాలాంధ్ర-నూజివీడు : తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇన్ఛార్జులు,బూత్ కన్వీనర్లు,మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులతో నియోజకవర్గస్థాయి సమావేశం సోమవారం నూజివీడు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ పార్టీ ఇన్ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి హాజరైన నియోజకవర్గ పరిశీలకులు బొద్దు వేణుగోపాలరావు, ముద్దరబోయినలు, నియోజకవర్గ నాయకులకు దిశానిర్దేశం చేశారు.నియోజకవర్గంలో పార్టీని బలోపేతం చేసే దిశగా సభ్యత్వాలు,ఓటర్ వెరిఫికేషన్ కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నూజివీడు మండల పార్టీ అధ్యక్షుడు ముసునూరు రాజా,పట్టణ అధ్యక్షుడు మల్లిశెట్టి జగదీష్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ చెరుకూరి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నలుగురు సారా తయారీదారుల అరెస్ట్

విశాలాంధ్ర-నూజివీడు : గత రెండు రోజులుగా నూజివీడు ఎస్ఇబి స్టేషన్ పరిధిలోని ముసునూరు,చాట్రాయి మండలాలలో నిర్వహించిన దాడులలో 9 మందిపై కేసులు నమోదు చేయగా నలుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఇబి ఇన్స్పెక్టర్ టి.గోపాలకృష్ణ తెలిపారు.ఈ దాడులలో ముసునూరు మండలం చెక్కపల్లి గ్రామంలో 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 12 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.చాట్రాయి మండలం పోలవరంలో 1500 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం చేసినట్లు ఆయన తెలిపారు.

వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జహీర్‌కు వైసీపీ నేతల సత్కారం

విశాలాంధ్ర - భీమడోలు : మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వైసీపీ మైనార్టీ నాయకులు అన్నారు. గుండుగొలను గ్రామానికి చెందిన ముస్లిం నాయకుడు షేక్ మహ్మద్ జహీర్ జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ గా నియమితులైన నేపథ్యంలో ఆయనను గ్రామ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి, అభినందించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉపసర్పంచ్, గ్రామపార్టీ అధ్యక్షులు ముదుండి సూర్యనారాయణ రాజు మాట్లాడుతూ ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు పార్టీ కోసం కష్టించి పని చేసిన వారికి తగిన సమయంలో గుర్తింపు ఇస్తూ పార్టీ శ్రేణులకు అండగా ఉంటున్నారన్నారు. జిల్లా వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ జహీర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ పార్టీ కోసం పని చేసిన వారికి తగిన గుర్తింపు ఇస్తున్నారన్నారు. ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు, ఎంపీ కోటగిరి శ్రీధర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు గొటికల మురళీ, నాయకులు నల్ల శ్రీనివాసరావు, మద్రాపుబాబు, నాగనబోయిన కృష్ణ, యూత్ కమిటీ వారు పాల్గొన్నారు.

25 ఏళ్లు వైకాపాదే అధికారం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : రాష్ట్రంలో మరో 25 ఏళ్లు వైకాపాదే అధికారం అని ఉప ముఖ్యమంత్రి దేవదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం లోని వైకాపా కార్యాలయంలో సోమవారం జరిగిన కన్వీనర్ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి వైకాపా జిల్లా అధికార ప్రతినిధి మాజీ జెడ్పీటీసీ ముప్పిడి సంపత్ కుమార్ అధ్యక్షత వహించారు. మంత్రి కొట్టు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమాన్ని పార్టీ కార్యక్రమాలను ఇంటింటికీ తీసుకువెళ్లి ప్రజలకు అవగాహన కల్పించా లని సూచించారు. రాబోయే ఎన్నికల్లో వైకాపాను మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలన్నారు.ఈ సభలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కైగాల శ్రీనివాస్, జడ్పిటిసి ముత్యాల ఆంజనేయులు, పెంటపాడు ఎంపీపీ దాసరి హైమావతి, వైకాపా జిల్లా అధికార ప్రతినిధి కొలుకులూరి ధర్మరాజు, తాడేపల్లిగూడెం ఎంపీపీ శేషులత తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలం కన్వీనర్ గా ముప్పిడి సంపత్ కుమార్ పెంటపాడు మండల కన్వీనర్‌గా మైలవరపు పెదబాబు తాడేపల్లిగూడెం వన్ టౌన్ కన్వీనర్ గా కొలుకులూరు ధర్మరాజు టూ టౌన్ కన్వీనర్ గా కర్రీ భాస్కరరావులను నియమిస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ ప్రకటించారు.

నేతాజీకి నివాళులు

విశాలాంధ్ర - లింగపాలెం : శ్రీవిద్య పాఠశాలలో నేతాజీ జయంతిని ఘనంగా జరిపారు. కార్యక్రమంలో పాల్గొన్న పాఠశాల డైరెక్టర్ రత్నాకర్ మాట్లాడుతూ నేతాజీని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు వెళ్ళాలని అన్నారు. క్రమశిక్షణతో ఉన్నప్పుడు అనుకున్న లక్ష్యాన్ని సాధిస్తారని పేర్కొన్నారు. నేతాజీ సేవలను కొనియాడుతూ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కళ్యాణం కమనీయం

విశాలాంధ్ర -ఆగిరిపల్లి : శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ కార్య నిర్వహణ అధికారి భవాని పరిరక్షణలో ఆలయ అర్చకులు స్వామివారిని అంగరంగ వైభవంగా ముస్తాబు చేశారు. ఆదివారం నాడు స్వామివారిని చంద్ర ప్రవాహనం పై కూర్చోబెట్టి గ్రామంలో పురవిదులైన నాలుగు కొట్టాయి లు రోడ్లను ఊరేగింపుగా స్వామివారిని భక్తులకు చంద్రప్రభ వాహనంపై దర్శనమిచ్చారు. ఆదివారం సాయంత్రం పెద్ద కొట్టాయి కళ్యాణమండపంలో శాంతి కళ్యాణ మహోత్సవం జరిపినారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భక్తులు స్థానిక నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఆగిరిపల్లి మండల వైఎస్ఆర్సిపి కన్వీనర్ నరసింహారావు, జడ్పిటిసి పిన్నిబోయిన వీరబాబు, ఎంపీపీ గొల్ల అనూష సోషల్ మీడియా మండల కన్వీనర్ వాకా సక్కేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగాల పేరుతో మోసపోవద్దు

- జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ

విశాలాంధ్ర - ఏలూరు క్రైమ్ : ఉద్యోగాల పేరుతో సామాజిక మాధ్యమాలలో చేసే ప్రచారాలను డబ్బులు కట్టి మోసపోవద్దని జిల్లా ఎస్పి రాహుల్ దేవ్ శర్మ తెలిపారు. సోమవారం స్థానిక జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యా దులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై సత్వరమే చట్ట ప్రకారం విచారణ జరిపి, ఫిర్యాదుదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎస్ పి మాట్లాడుతూ సైబర్ నేరాలకు గురైన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930కి ఫిర్యాదు చేస్తే కేసులలో దర్యాప్తును వేగవంతం చేస్తామన్నారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు.

ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించాలి

విశాలాంధ్ర- భీమవరం టౌన్ : టు వీలర్ నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా ఉండాలని జిల్లా ఎస్పీ యు. రవి ప్రకాష్ అన్నారు. సోమవారం ఆయన భద్రత వారోత్సవాలు పురస్కరించుకుని స్థానిక కొత్త బస్టాప్ ఎదురుగా ఉన్న జూపూడి కేశవరావు హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు. అనంతరం హెల్మెట్ ధరించిన వాహనదారులు తో అవగాహన ర్యాలీనిర్వహించారు.ఈ కార్యక్రమంలో. అడిషనల్ ఎస్పీ. ఏటివి సుబ్బరాజు. డి.ఎస్.పి.బి. శ్రీనాథ్, ట్రాఫిక్ సిఐ జి దాసు, వన్ టౌన్, టూ టౌన్, సిఐలు. కృష్ణ కుమార్, అడబాల శ్రీను, డిఎన్ఆర్, కేజీఆర్, కళాశాలల విద్యార్థులు,పలువురు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది. సామాజిక కార్యకర్తలు., ప్రజలు పాల్గొన్నారు.

రహదారి భద్రత వారోత్సవాలు

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : రహదారులపై ప్రయాణించే వారు రోడ్డు భద్రత నియమాలు పాటించినట్లయితే ప్రమాదాలను నివారించవచ్చని అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు సూచించారు సోమవారం జీలుగుమిల్లి జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు 34వ రహదారి భద్రత వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు మద్యం సేవించడం సెల్ఫోన్ మాట్లాడటం వలన ప్రమాదాలు జరుగుతాయని అన్నారు ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని అన్నారు రింగ్ రోడ్ల వద్ద సిగ్నల్ చూస్తూ జీబ్రా క్రాసింగ్ ఉన్నచోట్ల నడిచి వెళ్లాలని అన్నారు మిమ్ములను మీరు రక్షించుకోండి మీ కుటుంబాన్ని రక్షించుకోండి అనే నినాదంతో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు ప్రతి వాహనం 40 కిలోమీటర్ల స్పీడు దాటకూడదని సూచించారు ఈ కార్యక్రమంలో ఏఎంవి ఐ. కృష్ణవేణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అనపర్తి : ప్రజా సంక్షేమం కోసమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. స్థానిక సచివాలయం-3 పరిధిలో ఆది, సోమ వారంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఎమ్మెల్యే సత్తి పార్టీ నేతలు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తో కలిసి ప్రతి గడప గడపకు వెళ్ళి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఎమ్మెల్యేకి ప్రతి చోటా పూలమాలవేసి, హారతులిచ్చి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడపగడపకు కార్యక్రమం ప్రజాదరణ పొందుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పార్టీ పట్టణ అధ్యక్షులు నల్లమిల్లి మురళీమోహన్, బాలకృష్ణా రెడ్డి, జెడ్పిటిసి సత్తి గీతా వరలక్ష్మి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదేం కర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర - కాకినాడ, తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం తాళ్ళరేవు గ్రామంలో రచ్చ వారి పేట యాదవ పేటలో ముమ్మిడివరం నియోజక వర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ దాట్ల సుబ్బరాజు ఆదేశానుసారం ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం తాళ్ళరేవు మండలం తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధూళిపూడి వెంకటరమణ (బాబి), మందాల గంగ సూర్యనారాయణ, నడింపల్లి వినోద్, గంజా సూరిబాబు, మేడిశెట్టి సత్తిబాబు, రోళ్ళ చక్రవర్తి, దుర్గాప్రసాద్, శ్రీనివాస్, బందారు శ్రీను, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని యోధుడు నేతాజీ

విశాలాంధ్ర - దేవరపల్లి : అలుపెరగని స్వాతంత్ర సమయోధుడు నేతాజీని యువత ఆదర్శంగా తీసుకోవాలని అంబేద్కర్ రిస్ట్ కొండా వినాయక్ పిలుపు నిచ్చారు. మండలంలోని గౌరీపట్నంలో సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల్లో ధైర్య సాహసాలు కలిగిన వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. స్వాతంత్రయమే పరమావధిగా భావించి స్వాతంత్ర పోరాటంలో చురుగ్గా పాల్గొన్న వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఆయన లేకపోయినా ఆయన ఆశయాలు యువత పాటించాలని అన్నారు .ఈ సందర్భంగా నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్ పాదయాత్రకు భయపడ్డ జగన్

విశాలాంధ్ర - అమలాపురం : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్రకు భయపడి రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనుమతి ఇచ్చారని అమలాపురం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు ఎద్దేవాచేశారు. సోమవారం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణ బాబు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నారా లోకేష్ చేపట్టనున్న పాదయాత్ర ప్రభంజనం సృష్టించి జగన్ రెడ్డిని పదవీచితుడ్ని చేస్తుందన్న భయంతో ఉన్నారని ఆనందరావు అన్నారు. రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిగా మళ్ళీ చంద్రబాబు నాయుడు రానున్నారని రాష్ట్రంలో విసిగిపోయిన ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ఓడిస్తారని జోస్యం చెప్పారు. సమావేశంలో మెట్ల రమణ బాబు, దెందుకూరి సత్తిబాబు రాజు, పెచెట్టి విజయ లక్ష్మి, అధికారి బాబ్జి, మాజీ జడ్పిటిసి అధికారి జయ వెంకట లక్ష్మీ, దేశం శెట్టి లక్ష్మీ నారాయణ, నల్లా స్వామి, గంధం శ్రీను, బత్తుల ప్రసాద్, వలవల శివరావు తదితరులున్నారు.

విద్యార్థులకు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు ఆల్ ఇన్ ఒన్ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలో ఆత్రేయపురంలోని ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఏప్రిల్ నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థినీ విద్యార్థుల ఉత్తీర్ణతకు ఉపకరించేలా జడ్పీ సాధారణ నిధులతో రూపొందించబడిన స్టడీ మెటీరియల్‌ను జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, జడ్పీ సిఈఓ సత్యనారాయణ జిల్లాలోని అన్ని మండల పరిషత్ కార్యాలయాలకు పంపించారు. ఆత్రేయపురం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన ఆల్ ఇన్ ఒన్ మెటీరియల్‌ను పరిశీలించిన ఎంపీడీఓ నాతి బుజ్జి, ఎంఈఓ వరప్రసాదరావు మాట్లాడుతూ, తెలుగు, ఇంగ్లీషు మీడియంలలో అందించిన ఈ మెటీరియల్ విద్యార్థుల ఉత్తీర్ణతకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.

అచ్చియపాలెంలో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - సీతానగరం: మండలంలోని చీపురుపల్లి పంచాయతీ పరిధిలోని అచ్చియపాలెం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా నిర్వహించారు. దీనిలో భాగంగా గ్రామంలో ప్రతీ ఇంటికి తిరుగుతూ వారికి ఏమైనా సమస్యలు ఉన్నాయని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ రాష్ట్ర విభజన అనంతరం ఆర్థికంగా రాష్ట్ర అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సీఎం జగన్మోహన్ రెడ్డి గారు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలకు ఎక్కడా రాజీ పడకుండా అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో కె రమేష్, ఎంపీపీ జ్యోత్స్న, కన్వీనర్ ఘంటా శ్రీనివాస్, చాలమల సూజీరాజు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కొవ్వూరు : స్థానిక తెదేపా కార్యాలయంలో తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గ తెదేపా ద్విసభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయి చౌదరి కంటమని రామ కృష్ణల ఆధ్వర్యంలో కేక్ ని కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకేష్ పాదయాత్రను అడ్డుకోవడానికి జగన్ జీవో నెంబర్ వన్ విడుదల చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవో నెంబర్ వన్ ప్రతులను దగ్ధం చేశారు. ఈ కార్యక్ర మంలో మున్సిపల్ మాజీ చైర్మన్ చిన్ని, సూర్య దేవర రంజిత్, మద్ది పట్ల శివ రామకృష్ణ, జీవీ చలం, తోరం నగేష్, ముల్లపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చాగల్లులో ఘనంగా నారా లోకేశ్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - చాగల్లు : మండలంలోని ఊనగట్ల గ్రామంలో బొల్లిన శివ నాగేంద్ర ఆధ్వర్యం లో సోమవారం నారా లోకేష్ జన్మదిన వేడుకలు జరిగాయి. చాగల్లు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆళ్ల హరిబాబు, కేతా సాహెబ్,నాదెళ్ళ నాని, అబ్బూరి సీతయ్య,దొంగ రామక్రిష్ణ,పెనుమర్తి కిషోర్ గూడపాటి శ్రీను,కారింకి సత్యనారాయణ, పుల్లారి వెంకటేశ్వర రావు ,వీరవల్లి సత్యన్నారాయణ, ప్రత్తి సురేష్, మనెల్లి నాని తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లిలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - దేవరపల్లి : బడుగు బలహీన వర్గాలకు విశేష సేవలు అందిస్తున్న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని గోపాల పురం మాజీ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. దేవరపల్లిలో ఆయన పార్టీ కార్యాలయంలో నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా జన్మదిన కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కె. రవికుమార్, జె. వెంకటేశ్వరరావు, మెరుపో ఆదియా, ముప్పిడి అశోక్ కుమార్, చింతాల దాసు, బొల్లిన బాబి, దేవా, గుద్దే వెంకట సుబ్బారావు, జమి సూర్యచంద్రం, ఉప్పలపాటి వెంకటేశ్వరరావు, పటాన్ వల్లి, పి. రాజు, వీరమల్లు వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

సచివాలయ కన్వీనర్‌గా డాక్టర్ బాలకృష్ణ

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండల సచివాలయ కన్వీనర్ గా ఉంగుటూరు వన్ ఎంపీటీసీ సభ్యుడు డాక్టర్ పెనుగొండ బాలకృష్ణను వైయస్సార్ పార్టీ అధిష్టాన వర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు ఆయన సోమవారం విలేకరులకు తెలిపారు. బాలకృష్ణ వెలుగు సంస్థ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలను పొందారు. ఉంగుటూరు వన్ ఎంపీటీసీగా ఉన్న బాలకృష్ణ మండల పరిషత్ విప్‌గా వ్యవహరిస్తున్నారు.

దవులూరిని కలిసిన ఆవాల

విశాలాంధ్ర - సామర్లకోట : రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్మన్‌గా రెండోసారి అవకాశం కల్పించినందుకు ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ దంపతులు పెద్దాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరు దొరబాబును సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆవాల దంపతులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆవాల రాజేశ్వరి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రెండోసారి రాష్ట్ర అయ్యరక కార్పొరేషన్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దొరబాబుకి బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణకు కృతజ్ఞతలు తెలియజేశారు. వీరి వెంట ఆవాల లక్ష్మీనారాయణ అనుచరులు భారీగా పాల్గొన్నారు.